క్లుప్తంగా

వైభవంగా ప్రతిష్ఠ మహోత్సవాలు



ఆత్మకూరు : మండలంలోని గుడెప్పాడ్‌లో శ్రీసీతారామచంద్ర లక్ష్మణ సహిత ఆంజనేయ మూలమూర్తుల గరుడ స్థంభ ఆలయ ప్రతిష్ఠ మహోత్సవాలు యాజ్ఞికులు బీట్కూరి విజయ సారథి ఆచార్యులు, అర్చకులు ఆరుట్ల కేశవ మూర్తి ఆధ్వర్యంలో గురువారం వైభవంగా నిర్వహించారు. ప్రాబోధకి, అగ్నిమథనం, వేద మంత్రోచ్చరణల నడుమ పర్యఅగ్నికరణం, వాస్తు హోమం, మృత్తికాదివాసం, పంచగవ్యా దివాసం, జలాధివాసం, క్షీరాధివాసం, బలిహ రణం కార్యక్రమాలు చేపట్టారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యుత్‌ సమస్యల నివారణ చర్యలు



శాయంపేట : మండల కేంద్రంలో విద్యుత్‌ సమస్యల నివారణ చర్యలను అధికారులు గురువారం చేపట్టారు. రానున్న వర్షకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గాలిదుమారాలకు విద్యుత్‌ సరఫరాలో అంతరాయం కలగకుండా పలు కాలనీల్లోని విద్యుత్‌ తీగల కిందున్న చెట్ల కొమ్మలను తొలగించారు. ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ పక్కనే ఉన్న భారీ వృక్షం కొమ్మలు గాలిదుమారానికి విరిగి విద్యుత్‌ తీగలపై పడి ఇప్పటికే మూడు సార్లు ట్రాన్స్‌ఫార్మర్‌ కాలిపోయింది. ఈ క్రమంలోనే అడ్డంకిగా ఉన్న కొమ్మలు తొలగించారు. అలాగే విద్యుత్‌ స్తంభాలపై ఉన్న బంపర్లను సరిచేశారు. అవసరమైన మేరకు మరమ్మతు పనులు చేపట్టారు. కార్యక్రమంలో లైన్‌మెన్‌ సంతోష్‌, ఏఎల్‌ఎం విష్ణు, హెల్పర్‌ అరుణ్‌కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత



ఎల్కతుర్తి : మండల కేంద్రానికి చెందిన బీజేవైఎం కార్యకర్త తంగళ్లపెల్లి కార్తీక్‌ ఇటీవలే ఆత్మహత్య చేసుకుని మృతి చెందగా బాధిత కుటుంబానికి బీజేపీ నాయకులు గురువారం 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడారు. పార్టీ నేత, హౌజ్‌ఫెడ్‌ మాజీ చైర్మన్‌ బొమ్మ శ్రీరామ్‌ చక్రవర్తి ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి బియ్యం అందజేసినట్టు తెలిపారు. కార్తీక్‌ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ అనుబంధ గొర్ల కాపరుల విభాగం జిల్లా అధ్యక్షుడు ముష్కె వెంకటేష్‌, నాయకులు గొడిశాల వినయ్‌గౌడ్‌, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, నాయకులు పెరుకు మధుసూదన్‌, అర్జున్‌, నాగరాజు, సాంబరాజు, బొమ్మ ఫౌండేషన్‌ సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ పోటీల్లో రాణించాలి

వరంగల్‌: ఈనెల 27 నుంచి 31వ తేదీ వరకు అస్సాం రాష్ట్రంలోని గౌహతిలో జరగనున్న 37వ జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్‌ పోటీల్లో రాణించి తెలంగాణ రాష్ట్ర కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడింపజేయాలని గ్రేటర్‌ వరంగల్‌ మున్సిపల్‌ కార్పొరేషన్‌ పరిధిలోని 3వ డివిజన్‌ కార్పొరేటర్‌ జన్ను షీబారాణి సూచించారు. పైడిపల్లిలోని జై జవాన్‌ జై కిసాన్‌ స్పోర్ట్స్‌ క్లబ్‌లో శిక్షణ పొందిన విద్యార్థులకు స్పోర్ట్స్‌ కిట్లను గురువారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ నాయకులు అనిల్‌కుమార్‌, స్పోర్ట్స్‌ క్లబ్‌ చైర్మన్‌ శ్రీనివాస్‌, జన్ను కుమార్‌, సతీష్‌, సంపత్‌, కిషన్‌, శ్రీరాములు, బొల్లం విజయ్‌, హెచ్‌ఎం జలజ పాల్గొన్నారు.

భూక్యా విజయకు డాక్టరేట్‌

కేయూ క్యాంపస్‌: కాకతీయ యూనివర్సిటీలోని సోషియాలజీ విభాగం పరిశోధకురాలు భూక్య విజయకు యూనివర్సిటీ డాక్టరేట్‌ ప్రకటించింది. అఫిర్మేటివ్‌ యాక్షన్‌ ఆఫ్‌ గవర్న్‌మెంట్‌ అండ్‌ స్టాటస్‌ ఆఫ్‌ షెడ్యూల్డ్‌ ట్రైబ్‌ ఇన్‌ తెలంగాణ ఏ స్టడీ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి విజయకు డాక్టరేట్‌ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్‌ మల్లారెడ్డి తెలిపారు. విభాగం ప్రొఫెసర్‌ డాక్టర్‌ ఎం.స్వర్ణలత పర్యవేక్షణలో విజయ తన పీహెచ్‌డీ పూర్తిచేశారు. తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణే ధ్యేయం

- జెడ్పీ చైర్మన్‌ మారెపల్లి సుధీర్‌కుమార్‌

ఎల్కతుర్తి : అంధత్వ నివారణే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీ చైర్మన్‌ మారెపల్లి సుధీర్‌కుమార్‌ తెలిపారు. భీమదేవరపల్లి మండలంలోని గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అంధత్వ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేలా సీఎం కేసీఆర్‌ కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వంగ రవీందర్‌, ఎంపీపీ జక్కుల అనిత రమేష్‌, ఎంపీడీఓ భాస్కర్‌, సర్పంచ్‌లు తాళ్లపల్లి తులసమ్మ, వేల్పుల రవీందర్‌, ఎంపీటీసీ గోపీ శర్మ, కుమారస్వామి, అనీల్‌, సుమన్‌, రజిత, చైతన్య, మెడికల్‌ ఆఫీసర్‌ రెహ్మాన్‌, పాల్గొన్నారు.

దామెర : మండలంలోని తక్కళ్లపహాడ్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ కాగితాల శంకర్‌ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్‌ రియాజుద్దీన్‌, వైస్‌ ఎంపీపీ జాకీర్‌ అలీ, సర్పంచ్‌ బింగి రాజేందర్‌, ఏఎంసీ మాజీ వైస్‌ చైర్మన్‌ దాడి మల్లయ్య, మెడికల్‌ ఆఫీసర్‌ సందీప్‌, సూపర్‌వైజర్‌ శ్రీకాంత్‌, ఆర్‌ఐ భాస్కర్‌రెడ్డి, బీఆర్‌ఎస్‌ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దాడి రమేష్‌, నాయకులు గోగ్గూర రాజ్‌కుమార్‌, కన్నెబోయిన రమేష్‌ తదితరులు పాల్గొన్నారు.

నడికూడ : మండలంలోని నర్సక్కపల్లెలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని జెడ్పీటీసీ కోడెపాక సుమలతతో కలసి ఎంపీపీ మచ్చ అనసూర్య ప్రారంభించి మాట్లాడారు. శిబిరాన్ని గ్రామస్తులు వినియోగించుకోవాలని కోరారు.



ఎల్కతుర్తి : మాట్లాడుతున్న సుధీర్‌కుమార్‌



దామెర : శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ



నడికూడలో..

వైవిధ్యభరితమైన బోధన కీలకం

ధర్మసాగర్‌ : విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న సామర్థ్యాలు, నైపుణ్యాలను వెలికితీయడంలో వైవిధ్యభరితమైన తీరులో బోధించడం కీలకమని సీనియర్‌ డివిజనల్‌ సెక్యూరిటీ కమిషనర్‌ బి.రామకృష్ణ స్పష్టం చేశారు. మండలంలోని నారాయణగిరి గ్రామంలోని జెడ్పీ సెకండరీ స్కూల్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు సృజనాత్మకత కలిగి ఉంటారని చెప్పారు. వారి సామర్థ్యాలను బట్టి బోధిస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని చెప్పారు. లక్ష్యసాధనలో పేదరికాన్ని అడ్డంకిగా భావించొద్దని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, నోడల్‌ అధికారి డాక్టర్‌ రాంధన్‌, సర్పంచ్‌ కర్ర సోమిరెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్‌ వక్కల కరుణాకర్‌ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బి.రామకృష్ణ

నేడు ఎఫ్‌ఎస్‌సీఎస్‌ మార్ట్‌ ప్రారంభం

ఐనవోలు : మండలంలోని నందనం రైతు సేవా సహకార సంఘం (ఎఫ్‌ఎస్‌సీఎస్‌) ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఎఫ్‌ఎస్‌సీఎస్‌ మార్ట్‌ పేరిట ఏర్పాటు చేసిన కిరాణ, జనరల్‌ స్టోర్‌ను నేడు (శుక్రవారం) ప్రారంభించనున్నారు. నాబార్డు సహకారంతో పూర్తిగా సొసైటీ నిధులతో ఏర్పాటు చేయడానికి వరంగల్‌ డీసీసీబీ చైర్మన్‌ మార్నేని రవీందర్‌రావు సంకల్పించి వివిధ జిల్లాల్లో ఆయా సొసైటీల ద్వారా విజయవంతంగా నిర్వహిస్తున్న పలు సంఘాలను అధ్యయనం చేసి ఉమ్మడి వరంగల్‌ జిల్లాలో తొలి స్టోర్‌ను స్థానిక రెవెన్యూ కార్యాలయం పక్కనే ఉన్న సొసైటీ భవనంలో ఏర్పాటు చేశారు. డీసీసీబీ చైర్మన్‌ ఇప్పటికే మంత్రులు, ఎమ్మెల్యేలు, టెస్కాబ్‌ చైర్మన్‌ తోపాటు పలువురు ప్రముఖులను ఆహ్వానించారు. జిల్లాలోని పలు సొసైటీ చైర్మన్లకు, సొసైటీ పరిధిలోని పలు గ్రామాల నుంచి ప్రముఖులకు, పార్టీ నాయకులకు ఆహ్వాన పత్రిక పంపించారు. ప్రారంభోత్సవానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌ రావు, చీఫ్‌ విప్‌ దాస్యం వినయ్‌భాస్కర్‌, ఎంపీ పసునూరి దయాకర్‌. ఎమ్మెల్యే అరూరి రమేష్‌, టెస్కాబ్‌ చైర్మన్‌ కొండూరు రవీందర్‌రావు హాజరు కానున్నారు.

రంజాన్‌ వేడుకలకు ఏర్పాట్లు చేయండి

పరకాల : రంజాన్‌ వేడుకల నిర్వహణ కోసం పట్టణంలోని మసీదుల వద్ద ఏర్పాటు చేయాలని కోరుతూ మున్సిపల్‌ కమిషనర్‌ టి.శేషాంజన్‌స్వామికి మున్సిపల్‌ కోఆప్షన్‌ సభ్యురాలు ముఫీనా ఫాతిమా గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముఫినా మాట్లాడారు. ముస్లిములకు రంజాన్‌ మాసం అతి పవిత్రమైనదని చెప్పారు. ఈ క్రమంలో మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించుకునేలా ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. తాగునీటి, విద్యుత్‌ లైట్లు ఏర్పాటు చేయడంతోపాటు ప్రతిరోజూ మురుగు కాల్వలను శుభ్రం చేయించాలని, బ్లీచింగ్‌ పౌడర్‌ చల్లాలని కోరారు.



వినతిపత్రం అందజేస్తున్న ముఫినా ఫాతిమా

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



ఖిలా వరంగల్‌: ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీలు

ఖిలా వరంగల్‌: గర్భిణులు, బాలింతలు, పిల్లలు పోషకాలతో కూడిన మంచి పౌష్టికాహారాన్ని తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని స్థానిక కార్పొరేటర్‌ ముష్కమల్ల అరుణ, సీడీపీఓ విశ్వజ తెలిపారు. పోషణ్‌ పక్వాడ కార్యక్రమంలో భాగంగా వరంగల్‌ 33వ డివిజన్‌ పెరకవాడలోని అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీఓ విశ్వజ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్‌ బత్తిని రమాదేవి నేతృత్వంలో చిరుధాన్యాలు, పోషకాలపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికాహారం అందిస్తే చిన్నారులు త్వరగా ఎదుగుతారని చెప్పారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రమాదేవి, బాలస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, రామానుజం, సాంబమూర్తి, యాదగిరి, సదయ్య, తిరుపతి, భాగ్యలక్ష్మి, భవాని, శారద, సుజాత, సుకన్య, జ్యోతి, ఉపేంద్ర, మణెమ్మ పాల్గొన్నారు.

మడికొండలో..

మడికొండ: మడికొండలోని అంగన్‌వాడీ – 6వ సెంటర్‌లో పోషణ్‌ పక్వాడ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. 3వ రోజు చిరు ధాన్యాలతో వంటల పోటీలు నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లతో ప్రతిజ్ఞ చేయించారు. అంగన్‌వాడీ టీచర్లు రాజ్యలక్ష్మి, రాజమణి, మంజుల పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

హన్మకొండ అర్బన్‌: ఇటీవల కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్‌ చేశారు. ఈమేరకు బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు అదనపు కలెక్టర్‌ సంధ్యారాణిని గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. చేతికి వచ్చే సమయానికే అకాల వర్షంతో పంట ఉత్పత్తులు నేలపాలయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈక్రమంలో నష్టపోయిన ప్రతీరైతును సర్కారు ఆదుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్‌ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి, కిసాన్‌ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు పుల్యాల రవీందర్‌రెడ్డి, నాయకులు మునికంటి రవీందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, రాజమౌళి, వెంకటేశ్వర్లు, సమ్మిరెడ్డి పాల్గొన్నారు.



సంధ్యారాణికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

పరీక్ష ప్యాడ్లు, స్టేషనరీ అందజేత

హన్మకొండ అర్బన్‌: బాలసముద్రంలోని సోషల్‌ వెల్ఫేర్‌ బాలికల ఆనంద నిలయంలో పిల్లలకు పరీక్ష ప్యాడ్లు, జామెంట్రీ బాక్స్‌, పెన్నులు, పెన్సిళ్లను జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్‌ రాష్ట్ర వైస్‌ చైర్మన్‌, అనురాగ్‌ హెల్పింగ్‌ సొసైటీ ప్రెసిడెంట్‌ డాక్టర్‌ అనితారెడ్డి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్యార్థులకు చదువు, నడవడిక ముఖ్యమన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్‌ సుజాత పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం



శాయంపేట : మండలంలోని పత్తిపాక గ్రామంలో గ్రామపంచాయతీ నిధులతో చేపడుతున్న గ్రావెల్స్‌ రోడ్డు పనులను సర్పంచ్‌ చిట్టిరెడ్డి రాజిరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్‌ జెడ్పీ చైర్‌పర్సన్‌ గండ్ర జ్యోతి సహకారంతో గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ట్రాక్టర్‌ యూనియన్‌ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల క్షేత్ర సందర్శన



ఐనవోలు : మండలంలోని ఉడుతగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురువారం క్షేత్ర సందర్శన చేశారు. విద్యార్థులకు హెచ్‌ఎం చుంచుకాల లింగారావు ఆధ్వర్యంలో వివిధ రకాల మొక్కలు, పూలు, కాయలు, పండ్లు, కూరగాయలు, పంటలు, డంపింగ్‌ యార్డు, నర్సరీలను చూపించారు. వాటి, ఉపయోగం, తదితర అంశాలను విద్యార్థులకు ఆసక్తి కలిగేలా వివరిస్తూ అవగాహన కల్పించారు. గ్రామంలో పల్లె ప్రకృతి వనాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని లింగారావు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్‌ ఉపాధ్యాయురాలు ప్రతికంఠం ఉమాదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

వీఎన్‌ఆర్‌ జన్మదిన వేడుకలు



శాయంపేట : మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన మాజీ వైస్‌ ఎంపీపీ, బీఆర్‌ఎస్‌ నాయకుడు వంగాల నారాయణరెడ్డి (వీఎన్‌ఆర్‌) జన్మదినాన్ని హనుమకొండలోని ఆయన నివాసంలో నాయకులు గురువారం నిర్వహించారు. తొలుత నారాయణరెడ్డిని శాలువాతో సత్కరించి కేక్‌ కట్‌ చేయించారు. కార్యక్రమంలో పీఏసీఎస్‌ డైరెక్టర్‌ భగ్గి రమేష్‌, ఉపసర్పంచ్‌ దైనంపల్లి సుమన్‌, మాజీ మండల కోఆప్షన్‌ సభ్యుడు గౌస్‌, నాయకులు తోకల సమ్మిరెడ్డి, సుమన్‌, బేరుగు సాయి పాల్గొన్నారు.

కుట్టు మిషన్ల పంపిణీ

రామన్నపేట : ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న నలుగురు మహిళలకు ఇంటర్నేషనల్‌ వైశ్య ఫెడరేషన్‌ వరంగల్‌ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి మధు ఆధ్వర్యంలో సుందర సత్సంగ్‌ కృష్ణ మందిరంలో గురువారం కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సత్సంగ్‌ నిర్వాహకులు డాక్టర్‌ నాగబండి నర్సింహరావు, బాబురావు, జాతీయ కార్యవర్గ సభ్యులు గట్టు మహేష్‌బాబు, భద్రకాళి దేవస్థానం మాజీ ధర్మకర్త నూపునూరి వీరన్న, ప్రధాన కార్యదర్శి గుమ్మడవెల్లి సురేష్‌ తదితరులు పాల్గొన్నారు.

ఒంటరి మహిళకు ‘సఖి’ ఆశ్రయం



మహిళను చేరదీసిన సఖి సెంటర్‌ సిబ్బంది

దేశాయిపేట: దేశాయిపేట టౌన్‌లోని ఒక ఇంటి ఎదుట నాలుగు రోజులుగా నిస్సహాయ స్థితిలో ఒక మహిళ ఉందని డాక్టర్స్‌కాలనీ –2 నుంచి వచ్చిన ఫోన్‌కాల్‌కు వరంగల్‌ సెంటర్‌ సఖి సెంటర్‌ కోఆర్డినేటర్లు స్పందించారు. ఈమేరకు సదరు మహిళలకు గురువారం ఆశ్రయం కల్పించారు. వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. డాక్టర్స్‌ కాలనీ నుంచి 181 నంబర్‌కు కాల్‌ కాగా, అక్కడి వెళ్లి షెడ్డు కింద ఉన్న గుర్తు తెలియని మహిళ (50) వివరాలను సిబ్బంది శ్రీలత, సుధ సేకరించారు. దేశాయిపేట ప్రాంతానికి చెందిన తనను అన్న వదినలు ఇంటిలో నుంచి గెంటేసారని మహిళ చెప్పింది. ఆమె అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించి సఖి సెంటర్‌లో ఆశ్రయం కల్పించి అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు చేయించారు. కుటుంబ సభ్యులను పిలిచి సమస్యను పరిష్కరిస్తామని మహిళకు హామీ ఇచ్చినట్లు సఖి ఏఓ శ్రీలత తెలిపారు.

చిరుధాన్యాలతో మెరుగైన ఆరోగ్యం



ఎల్కతుర్తి : మాట్లాడుతున్న సీడీపీఓ స్వరూప



కమలాపూర్‌ : వంట చేస్తున్న దంపతులు

ఎల్కతుర్తి : ఆహారంలో చిరుధాన్యాలు తీసుకోవడం ద్వారా రక్తహీనతను నిర్మూలించి మెరుగైన ఆరోగ్యం పొందవచ్చని సీడీపీఓ స్వరూప స్పష్టం చేశారు. తద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చని తల్లులకు, గర్భిణులకు ఆమె సూచించారు. భీమదేవరపల్లి మండలంలోని ముస్తఫాపూర్‌ గ్రామంలో గురువారం నిర్వహించిన ‘పోషన్‌ పక్వాడ’ కార్యక్రమానికి ఆమె ముఖ్యతిథిగా హాజరై మాట్లాడారు. తల్లులు, గర్భిణులు తీసుకునే ఆహారంలో చిరుధాన్యాల వాడకాన్ని పెంచాలని సూచించారు. చిరుధాన్యాల వినియోగంతో ఆరోగ్యవంతమైన జీవితం గడపొచ్చని చెప్పారు. చిరుధాన్యాల్లో పోషకాలు, విటమిన్లు, ఐరన్‌, జింక్‌, పొటాషియం, మెగ్నీషియం, క్యాల్షియం సమపాళ్లలో ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్‌ పి.అనితదేవి, వైస్‌ ఎంపీపీ మాడుగుల ఎర్రజా, డాక్టర్‌ మనోహర్‌, సర్పంచ్‌ రజనాచారీ, అంగన్‌వాడీ కార్యకర్తలు శోభ, అరుణ పాల్గొన్నారు.

కమలాపూర్‌ : మండలంలోని కమలాపూర్‌, శంభునిపల్లి గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పెండ్యాల రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ మెండు రాధిక రమేష్‌ మాట్లాడారు. చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. కొర్రలు, సామలు, అరికెలు, ఊదలు, అండు కొర్రలు, రాగులు, జొన్నలు వంటి వాటిలో ఎక్కువ పోషకాలు ఉంటాయని వివరించారు. అనంతరం కిచెన్‌ గార్డెన్‌ ఏర్పాటు ద్వారా కలిగే ప్రయోజనాలు, ప్రాముఖ్యతపై గర్భిణులకు, తల్లులకు అవగాహన కల్పించారు. తదనంతరం చిరుధాన్యాలతో వంటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఉప సర్పంచ్‌ పి.కవిత కుమారస్వామి, వార్డు సభ్యురాలు పి.సరిత, అంగన్‌వాడీ టీచర్లు ఎస్‌.పద్మ, ఎం.శ్రీలత, ఏ.ఉమాదేవి, బి.తిరుమల, అంకూస్‌బీ, హేమలత, ఆశ కార్యకర్త వి.రజిత, మాజీ సర్పంచ్‌ రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌ స్ఫూర్తిని కొనసాగించాలి

పరకాల : దేశ స్వాతంత్య్రం కోసం ప్రాణాలు అర్పించిన భగత్‌సింగ్‌ స్ఫూర్తిని కొనసాగించాలని బీఆర్‌ఎస్‌ నాయకుడు, మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ రేగూరి విజయ్‌పాల్‌రెడ్డి కోరారు. స్థానిక అమరధామంలో భగత్‌సింగ్‌, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల చిత్రపటాలకు గురువారం నివాళులర్పించారు. అనంతరం విజయ్‌పాల్‌రెడ్డి మాట్లాడారు. భగత్‌సింగ్‌, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు చిరుప్రాయంలోనే ప్రాణత్యాగం చేశారని తెలిపారు. వారి స్ఫూర్తితో దేశాభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో మాదారం పీఏసీఎస్‌ చైర్మన్‌ నల్లెల లింగమూర్తి, పరకాల పీఏసీఎస్‌ వైస్‌చైర్మన్‌ చందుపట్ల రమణారెడ్డి, బీఆర్‌ఎస్‌ పట్టణ కమిటీ అధ్యక్షుడు మడికొండ శ్రీను, మహిళ అధ్యక్షురాలు గంటా కళావతి, కౌన్సిలర్లు మడికొండ సంపత్‌కుమార్‌, ఏకు రాజు, పోరండ్ల సంతోష్‌, పీఏసీఎస్‌ డైరెక్టర్‌ పంచగిరి శ్రీను, మార్కెట్‌ కమిటీ డైరెక్టర్‌ నక్క చిరంజీవి పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్‌ నాయకులు

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో..

పట్టణంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్‌ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్‌ మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్‌, పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్‌, నాయకులు బొచ్చు తరుణ్‌ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపోరు యాత్ర వాల్‌పోస్టర్‌ ఆవిష్కరణ

ఎల్కతుర్తి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విభజన హామీల అమలును డిమాండ్‌ చేస్తూ తలపెట్టిన ప్రజాపోరు యాత్ర వాల్‌పోస్టర్‌ను భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో సీపీఐ నాయకులు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు ఆదారి శ్రీనివాస్‌ మాట్లాడారు. ఈనెల 25న మహబూబాబాద్‌ జిల్లాలోని బయ్యారంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రజాపోరు యాత్రను ప్రారంభిస్తారని తెలిపారు. కాజీపేటలో రైల్వే కోచ్‌ ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయం, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. పోడు రైతులకు పట్టాలివ్వడంతోపాటు బొగ్గుగనుల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, హైదరాబాద్‌ నుంచి జనగామ వరకు ఇండస్ట్రీయల్‌ కారిడార్‌ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. ఏప్రిల్‌ 1న భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లికి పాదయాత్ర చేరుతుందని, అదేరోజు సాయంత్రం ముల్కనూరులో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి హాజరు కానున్నట్లు వివరించారు. సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రమేష్‌, కిషన్‌, బాలరాజు, కుమారస్వామి, రవి, వీరస్వామి, మౌనిక, స్వప్న, మమత తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

కల్యాణలక్ష్మి.. పేదింటి ఆడబిడ్డలకు వరం

రామన్నపేట: కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు వరంలాంటివని ప్రభుత్వ చీఫ్‌ విప్‌ దాస్యం వినయ్‌భాస్కర్‌ అన్నారు. నగరంలోని పోతననగర్‌ రోడ్డులోని మణిదీప గార్డెన్స్‌లో మేయర్‌ గుండు సుధారాణితో కలిసి 20 మంది లబ్ధిదారులకు చెక్కులను అందించారు. కార్యక్రమంలో కుడా చైర్మన్‌ సుందర్‌రాజ్‌ యాదవ్‌, కుడా మాజీ చైర్మన్‌ మర్రి యాదవరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ అజీజ్‌ఖాన్‌, 11వ డివిజన్‌ కార్పొరేటర్‌ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్‌, డివిజన్‌ అధ్యక్షులు, బూత్‌ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న చీఫ్‌ విప్‌, తదితరులు

అనిశ్రితరెడ్డికి నాట్యరవళి అవార్డు

హన్మకొండ కల్చరల్‌ : ఆంధ్రప్రదేశ్‌ రాష్ట్రంలోని తాడేపల్లిగూడెంలో బుధవారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బీవీఆర్‌ కళాకేంద్రం ఆధ్వర్యంలో 30వ జాతీయ స్థాయి ఉగాది ఆహ్వాన నాటిక పోటీలు, నృత్యోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రం నిర్వాహకులు పలువురు కళాకారులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులకు ఉగాది విశిష్ట సేవా పురస్కారాలు, అవార్డులు అందజేసి సత్కరించారు. ఈ నేపథ్యంలోనే శాస్త్రీయ నృత్య విభాగంలో హనుమకొండ జిల్లాకు చెందిన నిర్వాహకులు కుందూరు అనిశ్రితరెడ్డిని అవార్డుకు ఎంపిక చేశారు. ఆమెకు నాట్యరవళి అవార్డు అందజేసి అభినందించారు.